# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, తెలంగాణ 23 మే 2025


# వర్షంలోనూ.... భక్త జన ప్రవాహం

## పుష్కర స్నానాలకు తరలివస్తున్న భక్తజనం
## సౌకర్యాల కల్పనకై అధికారుల వ్యయప్రాయాసలు
## వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్







**జయశంకర్ భూపాలపల్లి జిల్లా / మహాదేవపూర్ మే 22, ( నినాదం న్యూస్):** దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పుష్కరాలలో ఎనిమిదవ రోజు వర్షం కురుస్తున్న భక్తజన ప్రవాహం మాత్రం తగ్గలేదు పలు ప్రాంతాల నుండి పుష్కర స్నానం ఆచరించేందుకు తండు తండాలుగా భక్తులు కాళేశ్వర క్షేత్రానికి చేరుకుంటున్నారు. ఓవైపు వర్షం భక్తుల సౌకర్యం కోసం అధికారులు ఏర్పాటు చేసిన రోడ్లు, చలువ పందిళ్ళు, టెంట్లు, విద్యుత్తు, లాంటి అభివృద్ధి పనులను చిందర వందర చేసేస్తుంది రోడ్లన్నీ బురదమయమై సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు కాస్త ఇబ్బందులు ఏర్పడ్డాయి. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే లు క్షేత్రంలో కలియ తిరుగుతూ అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సౌకర్యాల కల్పనకై వారు



చేస్తున్న వ్యయ ప్రయా సలకు భక్తులు అభినందనలు తెలుపుతున్నారు. వర్షం కారణంగా పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలుపుటకు ఇబ్బందికరంగా మారడంతో గురువారం సైతం కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది .మరో నాలుగు రోజులే పుష్కరాలు ఉండటంతో భక్తుల తాకిడి మరింతగా ఉంటుం దని అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

### స్నానమాచరించిన హస్తకళల అభివృద్ధి చైర్మన్

గురువారం తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ కుటుంబ సభ్యులు పుష్కర స్నానాన్ని ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి పూజారులు తీర్థ ప్రసాదాలతో పాటు మహదాశిర్వాదాన్ని అందజేశారు.

### విద్యుత్ అంతరాయం

వర్షం కారణంగా కాళేశ్వరంలో విద్యుత్ అంతరాయం కలిగింది. వెంటనే విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ నాయక్ పర్యవేక్షణలో ఆ శాఖ సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ చేశారు.



### ఏర్పాట్లు బేష్

సరస్వతి పుష్కరాలను 8 రోజులపాటు అత్యంత వైభవంగా భేష్ గ్గా నిర్వహించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు, ఎస్పీ కిరణ్ ఖరే లకు దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ర్ కితాబునిచ్చారు. గురువారం కాళేశ్వరం లోని దేవాదాయ శాఖ కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీ, దేవస్థాన ఈవోతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8 రోజులు పుష్కరాలు అత్యంత వైభవంగా విజయవంతంగా నిర్వహించారని అలాగే మరో నాలుగు రోజులపాటు భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులతో సమన్వయం తో పుష్కరాలను విజయవంతం చేయాలని ఆమె సూచించారు. భద్రత,వైద్యం,రవాణా, తాగునీటి, పారిశుద్ధ్యం, వర్షాల వల్ల విద్యుత్ సమస్యలు వంటి అంశాలపై జాగ్రత్తలు తీసుకొని ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఆమెకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కరాల నిర్వహణకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా వివరించారు. అవసరమైనచోట అదనపు అధికారులు, సిబ్బంది, మెడికల్ టీమ్స్ మోహరించినందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అన్ని విభాగాల అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ పిలుపునిచ్చారు.



# సేంద్రియ ఎరువులే పంటకు బలం..

## అనాది పద్ధతిని వదిలేసి ఆధునికరణ వైపు రైతుల పరుగు...

### సేంద్రియ ఎరువు వినియోగంతో భూమికి అనేక ప్రయోజనాలు

కోదాడ, మే 22(నినాదం న్యూస్):: సేంద్రియ ఎరువులతో పంటకుఎక్కువ బలం చేకూరడంతో పాటు దిగుబడి పెరు తుంది. రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నారు.రైతులు అనాదిగా వినియోగిస్తున్న ఎరువే ఇది.. అయితే రానురాను వ్యవసాయంలో యాంత్రీకరణ చొరబడడంతో పశుసంతతి తగ్గి పశువుల ఎరువు అందుబాటు లో లేకుండా పోయింది. పంటలకు ఉపయోగించే ఎరువుల్లో ఇది చాలా ముఖ్యమైంది. ప్రాథమికంగా ఈ ఎరువు ఏ పంట సాగులోనైనా వేసి తీరాల్సిందే. పంటలకు పోషకాలను అందించడంతో పాటు పొలంలో కురిసిన వాన నీటిని ఒడిసిపట్టి పంటలకు అందించడంలో పశువుల పేడ కీలకపాత్ర పోషిస్తుంది. మిగతా ఎరువులను పంటకు అందించాలన్నా ఈ ఎరువు తరువాత ఏదైనా పొలం లో ఒక వరుస మట్టి, ఆ తరువాత పశువుల ఎరువు మరో పొర మట్టి, పశువుల ఎరువు ఇంకో పొర ఆకులు, అలమలు, పశువుల మేత వేయగాతొక్కి పడేసిన చెత్త చెదారాలను తొల కరి వర్షాలు కురవగానే వెంటనే ఆ కుప్పలోని ఎరువు మట్టిని చిన్న చిన్న కుప్పలుగా పోసి పొలమంతా చల్లితే మంచి ఫలితం ఉంటుంది. ఇలా చేసి, పొలంలో వేయడం వల్ల పోషకాలు సమృద్ధిగా తయారై పంటకు కావాల్సిన బలాన్ని అందిస్తుంది.



కంపోస్టు ఎరువు

గ్రామాల్లో లభ్యమయ్యే చెత్త, రాలిన ఆకులు, పార్థీనియం, ఇతర కలుపు మొక్కలు, కుళ్లిన కూర గాయలు, వేరుశనగా కాయల పొట్టును కలిపి పశువుల పేడ, మూత్రంతో కుప్పగా వేసి కుళ్లిం పజేస్తే తయారయ్యే ఎరువే కంపోస్టు ఎరువు. దీనిని కూరగాయ పంటలకు, ఇతర పంటలకు వేస్తే మొక్కలు ఏపుగా పెరగడంతో పాటు, చీడ, పీడలు లేకుండా ఆశించిన దిగుబడి వస్తుంది.

కోళ్ల ఎరువు

కోళ్లఫారాల్లో లభ్యమయ్యే ఎరువు కోళ్ల కింద వేసిన పొట్టు, మల మూత్రాలతో సేంద్రియ ఎరువు తయారవుతుంది. దాదాపు 40 కోళ్ల నుం చి ఏడాదికి టన్ను ఎరువు వస్తుంది. ఈ ఎరువులో 3 శాతం నత్రజని, 2 శాతం భాస్వరం, 2 శాతం పొటాష్ ఉంటుంది. తేమ తగ్గే కొద్దీ పోషక శాతం పెరుగుతుంది.

ఉపయోగాలు ఇవే..

సేంద్రియ ఎరువుల వినియోగంతో భూమికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. సేంద్రియ పదార్థం భౌతిక లక్షణాలను మెరుగుపరు స్తుంది. బరువు నేలలు గుల్లబారి వేర్లు చక్కగా పెరగడానికి సహాయపడుతుంది. నీరు కూడా ఇంకుతుంది. ఇసుక నేలల్లో మట్టి రేణువుల అమరికను క్రమబద్ధీకరిస్తుంది. నీటిని గ్రహించి తేమను ఎక్కువగా కాలం పట్టి ఉంచుకొని పంటను బెట్టకు గురికాకుం డా చేస్తుంది. అలాగే నీటి ఎద్దడిని తట్టుకొనే శక్తి పెరుగుతుంది. నేలలోని పోషకాలను మొక్కలు గ్రహించేందుకు తోడ్పడే సూక్ష్మ జీవులకు ఆహారంగా ఉపయోగపడుతుంది.

# సమీకృత భవనాలు.. రూపు దాల్చేదెన్నడు?

## మూడేళ్లు గడుస్తున్నా పూర్తికాని మార్కెట్ భవనాలు

**మంచిర్యాల ప్రతినిది, మే 21 (నినాదం న్యూస్):** కూరగాయలు కొనాలంటే ఒక చోటుకు, చికెన్, మటన్, చేపలు, పూలు, పండ్లు కొనాలంటే మరో చోటుకు తిరగాల్సి వస్తుంది. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం జిల్లాలోని మున్సిపాలిటీల్లో సమీకృత మార్కెట్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలోని మున్సిపాలిటీల్లో సమీకృత మార్కెట్ల నిర్మాణాలు చేపట్టి మూడేళ్లు అయినా నేటికీ పూర్తి కాలేదు. మార్కెట్ నిర్మాణం కలగానే మిగిలపోనున్నాదా అన్నట్టు ఉంది. మార్కెట్ల నిర్మాణాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. స్లాబ్ దశలోనే ఆగిపోయి ప్రజల ఆశలు అడియాశలుగా మిగిలిపోయాయి. పనులు ప్రారంభించిన అనంతరం ప్రభుత్వం మారడంతో భవనాలు పూర్తి చేస్తారా లేదా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తే వ్యాపారులకు, విక్రయదారులకు ఉపశమనం కలుగుతుంది.



### తప్పని ఇబ్బందులు..

సమీకృత మార్కెట్లు అందుబాటులో లేకపోవడంతో వ్యాపారులు రహదారుల పక్కన విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో వ్యాపారులు, విక్రయదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇవి రూపొందితే వ్యాపారులందరూ ఒకే చోట విక్రయాలు సాగించొచ్చు. కొనుగోలు దారులకు కూడా ఎలాంటి ఇబ్బందులు. ఉండవు.

### నస్పూర్ లో...

నస్పూర్ మున్సిపాలిటీలో 2022 ఫిబ్రవరి 19న రూ.7.20 కోట్లతో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన సమీకృత మార్కెట్ నిర్మాణానికి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టారు. అప్పటి ఎమ్మెల్యే దివాకర్ రావు, కలెక్టర్ భారతీ హొళికేరి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 6 నెలల్లో నిర్మాణ పనులు పూర్తి అవుతాయని చెప్పిన ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పనులు జరగలేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి వనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

**అల్వాల్, మే 22( నినాదం న్యూస్)** మచ్చ బొల్లారం డివిజన్. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజనల్ లోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో డ్రైనేజీ. తాగునీటి పైప్ లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎండి అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, వై ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



## నటుడు, మిమిక్రీ కళాకారుడు హరికిషన్



వంగిపురం హరికిషన్ (మే 30, 1963 ? మే 23, 2020) ఆంధ్రప్రదేశ్ కు చెందిన మిమిక్రీ కళాకారుడు. ఒక గంటలో 100 మంది గొంతులను అనుకరించి 'శత కంఠ ధ్వన్యనుకరణ ధురీణ' బిరుదును పొందాడు. 1963, మే 30 తేదీన శ్రీమతి రంగమణి, వి.ఎల్.ఎన్. చార్యులు దంపతులకు ఏలూరులో జన్మించాడు. 8 సంవత్స రాల వయసులోనే తమ గురువుల కంఠాలను, బంధువుల కంఠాలను అనుకరించడం ప్రారం భించి క్రమంగా సమాజంలోని ప్రముఖుల, క్రికెట్ తదితర క్రీడాకారుల, రాజకీయ నాయకుల, సినీ తారల, కవుల, గాయకుల గొంతును అనుకరించడం నేర్చుకున్నాడు. అంతే కాక పశుపక్ష్యా దుల శబ్దాలు, యంత్రాలు చేసే శబ్దాలు, సంగీత వాద్య పరికరాల శబ్దాలను పలికించడం నేర్చుకున్నాడు .ఆయనకు భాషపై పట్టు, వాక్పటిమ, సమయస్ఫూ ర్తి ఆయనను మిమిక్రి రంగంలో ఉన్నత శిఖరాలకు చేర్చింది.తెలుగు చిత్ర సీమ లోలో అలనాటి సీనియర్ నటులైన నందమూరి, అక్కినేని, ఎస్వీఆర్, గుమ్మడి, కృష్ణ, శోభన్ బాబు, చిరంజీవి ..ప్రస్తుత యూత్ హీరోలైన జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్ వరకు అందరినీ అలవోకకా అనుకరించ గల మిమిక్రీ కళాకారుడు హరికిషన్. కేవలం తెలుగు సినిమా పరిశ్రమ లోని ఆర్టిస్టులనే కాకుండా హాలీవుడ్, బాలీవుడ్ సినిమా నటులను అద్భుతంగా అనుకరించేవాడు. సినీ హీరో లు, నటులే కాక, ప్రధానులు, రాష్ట్రాల్లో మాజీ, ప్రస్తుత ముఖ్య మంత్రులు.. ఎన్టీఆర్, వైయస్ఆర్, చంద్రబాబు, రోశయ్య, కేసిఆర్ ఇలా ఎందరి గొంతులనో అనుకరించే వాడు. డైలాగ్‌లు అనుకరిం చడమే కాదు, కొన్ని చిన్న స్కిట్‌లను వారు చేస్తే ఎలా ఉంటుందో చేసి చూపించే వాడు.

తద్వారా ప్రేక్షకులని కడుపుబ్బా నవ్వించే వాడు. హైదరా బాద్‌లోని ఆల్ సెయింట్ హైస్కూల్‌లో 12 ఏళ్ళపాటు గణిత , భౌతిక శాస్త్ర ఉపాధ్యాయు డిగా, తరు వాత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం లో మిమిక్రి లెక్చరర్‌గా పనిచేశాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2020, మే 23న మరణించాడు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
23 మే
2025



# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది

- కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ
- ఆధునికరించిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభం
- ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా వరంగల్ తో సహా 103 రైల్వేస్టేషన్ల ప్రారంభం





**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భారతీయ రైల్వే ప్రయాణ ప్రమాణాలలో సరికొత్త అధ్యాయానికి నాంది అని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. దేశవ్యాప్తంగా ఆధునికరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం రాజస్థాన్ లోని బికినీర్ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే లు కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రైల్వే అధికారులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి వర్మ శ్రీనివాస్ రాజులి మాట్లాతూ పార్టీలకతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన తో అమృత్ భారత్ పథకంలో వరంగల్ స్టేషన్ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు.భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి ఇతర దేశాలతో పోటీపడే విధంగా పెద్ద ఎత్తున అమృత్ భారత్ స్కీం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు కూడా తీసుకురావడానికి భారత్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాగా 2014 కంటే ముందు రైల్వేల నిర్మాణం చూసినట్లయితే ప్రస్తుతం 5300 కోట్లు కేటాయించి రైల్వేలను ఆధునీకరించామని అందుకు ప్రతి ఒక్కరూ అభినందించదగిన విషయమని అన్నారు. భారతదేశంలోని 1300 రైల్వే స్టేషన్ లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు ఉన్నాయని ప్రస్తుతం మూడు రైల్వేస్టేషన్లో ప్రారంభించుటకు శ్రీకారం చుట్టిందని మిగతా రైల్వే స్టేషన్లను త్వరలో ప్రారంభించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ లో భాగంగా పాతిక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామని, వరంగల్లో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని,అత్యధిక హంగులతో రానున్న 30 సంవత్సరాల లో రైల్వేలను ఆధునికరించే విధానంలో వృద్ధులకు వికలాంగులకు టాయిలెట్స్ వెయిటింగ్ రూమ్స్ ఎస్కులేటర్స్ తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఏర్పాటు చేయుటకు అమృత్ భారత్ స్కీమ్లో ఉన్న నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లను ఆధునికీకరించడం జరిగిందన్నారు. అందులో వరంగల్ రైల్వే స్టేషన్ ఉందన్నారు. రాష్ట్రం లోని మూడు రైల్వే స్టేషన్ లను ప్రారంభిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే హైదరాబాద్ ఎలా అయితే అభివృద్ధి చెందిందో ఆ విధంగానే వరంగల్ నగరం కూడా అభివృద్ధి సాధించాలని అన్నారు. వరంగల్ చాలా ముఖ్యమైన నగరమని అన్నారు. ప్రధానంగా ఉత్తర భారత దేశానికి, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ పాయింట్ అని, డివిజన్ గా ప్రకటించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ మొదటి దశలో కొంత భాగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రెండవ దశలో 76 కిలోమీటర్ల విస్తరణను 24500 కోట్లతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలు త్వరగా ఆమోదించాలని చేయాలని కోరారు.మహానగారానికి రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేసుకుంటున్నామని దానికి సమాంతరంగా రైల్వే లైన్ ను కూడా ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు.వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్, కల్వకుర్తి మాచర్ల , డోర్నకల్ గద్వాల్ కొత్త రైల్వే రైల్వే లైన్లతోపాటు హైదరాబాద్ మహానగరానికి మెట్రో రైలు, ఆర్ ఆర్ ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుకొంటు. దీనికి తోడుగా ఇంకను నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 37 రైల్వే స్టేషన్లను త్వరలో పూర్తి చేసి త్వరలో అందుబాటులో తీసుకొస్తున్నందుకు ప్రధానమంత్రి మోడీ కు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతిచర్చలు జరుపాలి




**నిజామాబాద్ ప్రతినిధి, మే 22 (నినాదం న్యూస్) :** ఆపరేషన్ కగార్ ని వెంటనే ఆపివేసి, మావోయిస్ట్ లతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్స్ చేస్తూ సిపిఐ, సిపిఐ (యం),సి.పి.ఐ. (యం.ఎల్) మాస్ లైన్, సి.పి.ఐ. (యం.ఎల్) న్యూ డెమోక్రసీ,బహుజన సమాజ్ పార్టీ,పౌర హక్కుల సంఘం, మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో కోటగల్లిలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. అనంతరం నగరంలోని కోటగల్లిలోని ఎన్ఆర్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి,పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి అల్గోట్ రవీంధర్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు ఖనిజ సంపదను దోచిపెట్టేందుకే ఛత్తీస్ గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని విమర్శించారు. దేశంలో మావోయిస్టులను,వామపక్ష భావజాలాన్ని అంతం చేయడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ చేపట్టి బూటకపు ఎన్ కౌంటర్లు చేయిస్తున్నారన్నారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి తాము సిద్ధమని మావోయిస్టులు బహిరంగంగానే తెలిపినప్పటికీ, కార్పొరేట్ శక్తులకు అడవిలోని ఖనిజ సంపదను దోచిపెట్టేందుకు దుర్మార్గపు వైఖరిని ప్రదర్శిస్తూ మావోయిస్టులతోపాటు ఆదివాసులపై బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తున్నారని అన్నారు. ఆపరేషన్ కగార్ పై స్వతంత్ర న్యాయవిచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో సి.పి.ఐ. (యం.ఎల్ )నిజామాబాద్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) జిల్లా నాయకులు ఓమయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు జలంధర్, పోతే ప్రవీణ్, మానవ హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి జి రమేష్, అన్వేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక లాభాలు

- రసాయనిక ఎరువుల వాడకంతో భూసారం తగ్గుతుంది
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో
- శాస్త్రవేత్తలు డా.టి.రాజేశ్వర్ రెడ్డి,డాక్టర్ కె.పరిమళ



**కొడంగల్, మే 22 (నినాదం న్యూస్) :** అధిక మొత్తంలో రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గుతుందని పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని,పంటల దిగుబడి తగ్గుతుం దని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ టి రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కే పరిమల లు అన్నారు. గురువారం రోజు బొంరాస్ పెట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ,రైతులకు వ్యవసాయ పద్దతులపై పలుసూచనలు చేశారు. వీలైనంతవరకు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. పంట దిగుబడులు, పురుగుల నివారణలో రైతులు పాటించవలసిన శాస్త్రీయ సలహాలను వివరించారు. రైతులు పంట మార్పిడి పద్ధతిలో వ్యవసాయాన్ని కొనసాగించాలని పంట మార్పిడి చేయడం వలన, సేంద్రియ ఎరువులు వాడడం వలన అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు.నీటి వసతి తక్కువగా ఉన్నవారు డ్రిప్ పద్దతులను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలజిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎస్ రాజేష్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహులు గౌడ్,మండల వ్యవసాయ అధికారి ఎం.పోలప్ప, వ్యవసాయ విస్తరణ అధికారి స్వాతి, శైలజ, పవన్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం

- కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి




**ఖమ్మం, మే22(నినాదం):** ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ధరణి చట్టాన్ని ప్రక్షాళన చేసి, ప్రజలు మెచ్చే విధంగా భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. చట్టం విధి విధానాలపై ప్రజల్లో అవగాహన కు మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు, రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా తాను పర్యటించినట్లు తెలిపారు. ఏ గ్రామం, ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు ధరనితో ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశానని అన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు, ఆసాములు భూ భారతి చట్టంపై సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి, అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, దాదాపు 3200 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల్లో 50 శాతానికి పైగా సాదా బైనామ కి సంబంధించి ఉన్నాయని, కోర్ట్ లో సాదా బైనామ కి సంబంధించి కేస్ వెకేట్ కాగానే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. జూన్ 2 నాటికి మొదటి విడత పైలట్ మండలాల అన్ని సమస్యలు, రెండో విడత 28 మండలాల్లో సత్వర పరిష్కార సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. సాగుయోగ్యమైన అసైన్డ్ భూముల్లో ఉన్న కడు పేదవారికి పట్టాలు ఇస్తామన్నారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతిచట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారించేందుకు అధికార యంత్రాంగం గ్రామాలకు వస్తుందన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధి తో పనిచేస్తారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం పేదవారికి ఇస్తుందని మంత్రి తెలిపారు. అందులో 1.95 లక్షల లబ్ధిదారులను ఇప్పటికే ఫైనల్ చేశామన్నారు. మిగతా 2.55 లక్షల లబ్ధిదారులను ఈ నెలాఖరుకు ఫైనల్ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 9800 చెంచు, చెంచు ఉపకులాల కుటుంబాలన్నింటికి పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. ఐటీడీఏ ప్రాంతాల్లోని గిరిజనులకు అదనంగా మరో 10 వేల ఇండ్లు ఇస్తామన్నారు. పైలట్ గా ప్రతి మండలం నుండి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి, 8 వేల ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇండ్లు ప్రారంభించిన వారికి మొదటి విడత పేమెంట్ అందజేశామన్నారు. ప్రతి సోమవారం పేమెంట్ చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 2 న కనీసం వేయి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే 3-4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు నోటిఫికేషన్ ఇస్తే, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. 50 పనిదినాల్లో వీరికి శిక్షణ ఇచ్చి, అనంతరం పరీక్ష పెట్టి, ఉత్తీర్ణత పొందిన వారిని లైసెన్స్ సర్వేయర్ గా గుర్తిస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో 458 లైసెన్స్ సర్వేయర్ కి దరఖాస్తు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, నిరుద్యోగ యువతకు ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా కార్యాచరణ చేస్తామన్నారు.ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని మంత్రి తెలిపారు. గతంలో విఆర్వో, విఆర్ఏ లుగా పనిచేసిన వారి నుండి ఆప్షన్లు తీసికొని, వారికి ఈ నెల 27న పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత పొందిన వారిని గ్రామ రెవెన్యూ అధికారిగా నియమిస్తామన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా, వచ్చిన ఆదాయంతో అప్పులు కడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాస్త ఆలస్యమైన ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

# అక్రమ నిర్మాణాలు జోరు

- అమీన్ పూర్ , కృష్ణారెడ్డిపెట నిబంధనలను పాటించకుండా బిల్డింగ్ నిర్మాణాలు
- చోద్యం చేస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు








**జిన్నారం/పటాన్ చెరు మే 22 (నినాదం న్యూస్) :** కాపాడాల్సిన వాడే కాటేస్తుంటే కాపేమి చేయగలడన్న చందంగా ఉంది అమీన్ పూర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు. ఉన్నతాధికారుల కళ్లుగప్పి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా వాటిని అరికట్టాల్సిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. మున్సిపల్ కమిషనర్ సైతం కింది సిబ్బంది చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరించడం అక్రమ నిర్మాణదారులకు వరంగా మారింది. కృష్ణారెడ్డి పెట పలు కాలనీలలో నిబంధనలను అతిక్రమిస్తూ యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు అవేమి పట్టనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. కింది స్థాయి సిబ్బంది చేతవాటం ఉన్నతాధికారుల నిఘా వైఫల్యంతోనే యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ అధికారుల తీరుపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జి ప్లస్ టు అనుమతులు పొందిన కొందరు బిల్డర్లు నిబంధనలను అతిక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ, మున్సిపల్ కమీసనర్ గానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. జి ప్లస్ టు అనుమతులు పొందిన బిల్డర్లు నిర్మాణం చుట్టూ సెట్ బ్యాక్ గా కనీసం 5 అడుగులు వదిలి నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. అనుమతులు మించి అక్రమ నిర్మాణాలు చేపట్టారాదని స్పష్టమైన ఆదేశాలు ఉంటాయి. కానీ ఇక్కడ అవేమీ పట్టవు అక్రమ నిర్మాణదారులు నిబంధనలకు నీళ్లొదులుతూ సెట్ బ్యాక్ నిబంధనలకు కాలరాస్తూ యథేచ్ఛగా అనుమతులకు మించి జి ప్లస్ 5, 6 అదనపు అంతస్తులు చేపడుతున్నా అరికట్టాల్సిన మున్సిపల్ అధికారులు అవేమిపట్టనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది.ఇంత భారీ మొత్తంలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారంటే ఎంత పెద్ద మొత్తంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చని స్థానికులు అంటున్నారు. ముడుపుల కోసం పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాయకుండా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దుర్వాసనతో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మురుగునీరు

- పట్టరాని అధికారులు



**మహేశ్వరం, మే 22 (నినాదం న్యూస్) :** రోడ్డు పొడవునా దుర్వాసనతో ముక్కు మూసుకో వలసిందే ఎక్కడ లేని అధికారులు నియోజకవర్గంలో పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటారు, మురుగునీరు మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బి.యన్. రెడ్డి నగర్, ఖాన్ సాహెబ్ మజీద్ వినాయక్ నగర్ హిల్స్ రోడ్ నెంబర్ 19 శ్రీశ్రీ మెడికల్ షాప్ వద్ద కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు పాదచర్లు మహిళలు పెద్దలు వెళ్ళే రోడ్డు మీద రావడంతో కాలనీ నుంచి రావడం పాదచర్లు, వాహనదారులు, బ్యాంకుకు వచ్చే కస్టమర్లు, విద్యార్థులు డ్రైనేజీ పొంగి పొల్లడం వల్ల వచ్చే వ్యర్థాలు దుర్వాసన తో జారీ గాయాల పాలవుతున్నారు, ఎక్కడికక్కడ చిన్నచిన్న వాణిజ వ్యాపారస్తులు దుర్వాసనతో కాలనీలలో జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజుల తరబడి డ్రైనేజీ మురికి నీరు పొర్లుతున్న అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గంటలు కాదు రోజులు కాదు నెలలు తరబడి పొంగిపొర్లుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. డ్రైనేజీ సమస్య అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే దాఖలాలు లేవని బస్తి వాసులు ఆరోపిస్తున్నారు. వాటర్ వర్కర్స్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో నిత్యం డ్రైనేజీ మురుగునీరు రోడ్డుపై పొంగి పొర్లుతూ ప్రవహిస్తుంది. డివిజన్ పరిసర ప్రాంతాల్లో నిత్యం ప్రదక్షిణలు చేసి నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా ప్రాంతాల వాసులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ప్రయాణికులు వేల సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఇకపోతే సమీపంలో ఉన్న పాఠశాలలు దేవాలయాలు చర్చిలు స్థానికులు పాదచారులు వాహనదారులు చిరు వ్యాపారస్తులు పరిధిలోని వివిధ ప్రాంతాలలో పొంగిపొర్లుతుండగా పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయి. ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా ఇక్కడి అధికారులు సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆయా ప్రాంతాల నివాసులు పేర్కొంటున్నారు. ఎప్పుడు చూసినా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని దీంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో అయోమయంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు అందుబాటులో ఉండటం లేదని ఇక్కడి క్రింది స్థాయి సిబ్బంది తమకు ఏమీ తెలియదని తప్పించుకుంటున్నారు అని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు మామూలు సమయంలో నిత్యం పొంగి పొర్లుతూ రోడ్ల అని దుర్గంధం వెదజల్లుతూ జలాశయాలను తలపిస్తున్నాయి. వర్షాలు కురిస్తే వరదనీటితో పొంగిపొర్లి డ్రైనేజీ మ్యాన్ హోల్ మూతలు సైతం పోతాయని అలాంటి సమయములలో రాకపోకలు సాగించడానికి భయాందోళనలకు గురవుతున్నారని అటు ప్రజలు ఇటు వాహనదారులు అటు పోలీసులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించి తూతూమంత్రంగా చర్యలు చేపడుతున్నారని ప్రాణాలు పోతే తప్ప వాటర్ వర్కర్స్ అధికారులకు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ప్రస్తుతం ఈ మార్గంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. డ్రైనేజీ పొంగి పొర్లుతున్నడంతో పనులు నిలిచిపోయాయి వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా వాటర్ వర్కర్స్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## ముంపు సమస్యను త్వరలో పరిష్కరిస్తా

### - శాంతి సాయిజెన్ శేఖర్



**నాచారం, మే 22 ( నినాదం న్యూస్ ) :** నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ముంపు సమస్యను త్వరలో పరిష్కరిస్తామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. 9 సంవత్సరాల కాలంలో నాచారంలో దాదాపుగా అన్ని ముంపు ప్రాంతాలలో డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. వర్షపునీటి డ్రెయిన్లు ఏర్పాటు చేయడం జరిగింది. కేవలం జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద చిన్న వర్షము వచ్చిన మోకాలలోతో నీళ్లు నిలిచి ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించడానికి చాలా ప్రయత్నాలు చేయడం జరిగింది. కానీ లెవెల్ సమస్య వల్ల ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపో వడం జరిగింది. తొందరలోనే ఈ సమస్యకు పరిష్కారం దిశగా పనులు చేయిస్తామని సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డిఈ బాలకృష్ణ, ఏఈ లు కీర్తి వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బారాస నాయకులు సాయిజెన్ శేఖర్, భూపాల్ రెడ్డి, మరియు రాంబాబు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో మౌలిక వసతులు కల్పనకు కృషి

### -కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్




**అల్వాల్, మే 22 (నినాదం న్యూస్) :** వెంకటాపురం డివిజన్ లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అన్నారు. వెంకటాపురం లోని సత్యసాయి ఎన్క్లేవ్ లో 38 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ స బి త అనిల్ కిషోర్ ఆమె మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పించి వెంకటాపురం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్ది అగ్రగామిగా నిలుపుట తన కర్తవమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రెసిడెంట్ నరసయ్య గౌడ్, రాఘవేంద్ర ,యాదయ్య, కోటిలింగం, శీలయ్య ,మనోహర్ గుప్తా, సూర్యం, స్థానిక నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మోసిన్, జామేదార్, మురళి గౌడ్, రాజు నాయక్, పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలి

### -తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు

**కోదాడ, మే 22(నినాదం న్యూస్):**
ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రతియేటా నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనత, నిర్లక్ష్యం వల్ల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమాయకులైన రైతులకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలను రైతులకు అమ్మక ముందే ఆయా కంపెనీల విత్తనాల నమూనాలను షాపుల నుండి సేకరించి ల్యాబ్ లకు పంపించి పరీక్షలు చేయించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఈనాటి వరకు ఆప్రక్రియను ప్రారంభించిన దాఖాలాలు లేవని ఆరోపించారు. అడపాదడపా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వటం తప్పితే, ఇంతవరకు నకిలీ విత్తనాలను పట్టుకున్నట్లు ఒక్కటంటే ఒక్క సంఘటన లేదని హేళన చేసారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోయిన సందర్భాల్లో షాపు యజమానితో పాటు ఆప్రాంత వ్యవసాయ శాఖ అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



## వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం




**నేరేడుచర్ల మే 22(నినాదం న్యూస్):**
నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద గురువారం సోమప్ప చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ ధర్మపత్ని కళ్యాణి వారి కూతుర్లు జయతి,జయశ్రీ ల పుట్టినరోజు మరియు తాళ్లూరి ఆండాలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు తాళ్లూరి శ్రీనివాస్ ధర్మపత్ని పద్మ మరియు మాశెట్టి జయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు కోడళ్ళు మాశెట్టి సైదయ్య ధర్మపత్ని నాగలక్ష్మి మాశెట్టి మోహన్ ధర్మపత్ని విజయలక్ష్మి లు చలివేంద్రం వద్ద పులిహోర దద్దోజనం మజ్జిగ పంపిణి చేశారు.కార్యక్రమానికి డిస్టిక్ చైర్మన్ కొత్త లక్ష్మణ్,డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీ ప్రసన్న,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు,వాసవి క్లబ్ అధ్యక్షుడు అయిత కృష్ణ సుమంత్,సెక్రటరీ గరినే వాసు,ట్రెజరర్ చెరుకు రాము,వనిత క్లబ్ అధ్యక్షురాలు గర్నే జ్యోతి,సెక్రటరీ చెరుకు కవిత,రేపాల ఊర్మిళ,ఊటుకూరి నటరాజ్,పాల్వాయ్ గోపాలకృష్ణ,పోలిశెట్టి వెంకటేశ్వర్లు,జూలూరు అశోక్, కట్టమూరి మధు,అనిల్,చందా కిషన్,మాశెట్టి సైదయ్య,మాశెట్టి మోహన్,పైడిమర్రి వాసు,నోముల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలి

**భూపాలపల్లి, మే 22 (నినాదం న్యూస్):**
సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖేరే గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు. రాత్రి సమయంలో రహదారులపై వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదని , ఓవర్టేక్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్పీ కోరారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే వాహనదారుల కోసం ఇప్పటికే వన్ వే విధానం అమలుచేస్తున్నామని, భక్తులు వన్ వే కు సహకరించాలని ఎస్పీ కోరారు. పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ ఇంటికి చేరుకోవాలనేదే పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ వెల్లడించారు.

## సరస్వతి పుష్కరాల్లో మాజీ ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి, మే 22 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు దంపతులు పాల్గొన్నారు. పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం సరస్వతి దేవిని, ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్ రావు పాల్గొన్నారు.

## పదో తరగతి టాపర్స్‌కు జీడిమెట్ల సిఐ మల్లేష్ దంపతుల ప్రోత్సాహం



**కుత్బుల్లాపూర్, మే 22 (నినాదం న్యూస్):**
జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న గడ్డం మల్లేష్ కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఆరుగురు విద్యార్థులను సీఐ మల్లేష్ దంపతులు బెంగళూరుకు విమాన ప్రయాణం చేశారు. తిక్కనూర్ జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నుండి ఇద్దరు బాలికల్ హై స్కూల్ నుండి ఇద్దరు టాపర్స్, జంగంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఇద్దరు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గురువారం మల్లేష్ సతీమణి సుశీల కెమిస్ట్రీ లెక్చరర్ తో కలిసి భిక్కనూర్ నుండి బెంగళూరు కు బీ టు బీ అనే ప్రోగ్రాం ద్వారా విమాన ప్రయాణం చేశారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులను బెంగుళూరు తీసుకెళ్లి అక్కడ విశ్వేశ్వరయ్య విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. బెంగళూరులో ఉన్న వివిధ ముఖ్యమైన ప్రదేశాల్ని వారికి చూపించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి దిగిన సుశీల, మల్లేష్ దంపతులు ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడడంతో ఎక్కడి నుండి వచ్చామో ఆ యొక్క మూలాలను మర్చిపోవద్దు అనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మండల టాపర్స్ స్కూల్ టాపర్స్ మొత్తం ఆరుగురిని ఎంపిక చేయగా అందులో ఐదుగురు బాలికలు ఉండడం గమనాహరం. టాపర్స్ గా నిలిచిన విద్యార్థులలో సహస్ర, స్పందన, వంశిక, సహస్ర, నౌసేన్, మహేష్ వీరు ఎక్కువ మార్కులు తీసుకున్న విద్యార్థులు జాబులు జాబితాలో ముందు వరుసలో ఉన్నారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ గత ఐదు సంవత్సరాలుగా క్రైమ్ ఫ్రీ ఇండియా అనే ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజల్లో అనేక రకాలైన సైబర్ నేరలపై అవగాహన కల్పిస్తూ ఎలాంటి మెలకువలు పాటించలో తెలియజేస్తూ సమాజ సేవలో తన వంతు సహకారం అందిస్తున్నారు. ఆ సమాజ సేవకు కొనసాగింపుగా ఈ సంవత్సరం బిక్నూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి బెంగళూరు తీసుకువెళ్లి వారికి అక్కడి అభివృద్ధి, విజ్ఞాన కేంద్రాలను సందర్శింపచేయడం విద్యార్థులను ప్రోత్సహించుటకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం గా గడ్డం మల్లేష్ దంపతులు పేర్కొన్నారు.

## బాలిక కిడ్నాప్ రేప్ కేస్ నిందితుడు అరెస్ట్




**కుత్బుల్లాపూర్, మే 22 (నినాదం న్యూస్) :** మైనర్ బాలిక కిడ్నాప్ రేప్ కేసులో పోలీసులకు దొరకకుండా తప్పించి తిరుగుతున్న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు బాలనగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు. గురువారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి తెలిపిన కేసు వివరాల ప్రకారం బాలానగర్ పి.యస్ పరిధి వినాయక నగర్ లో నివాసముంటున్న మైనర్ బాలిక 5 వ తరగతి చదువుకుంటుంది.. పొరుగున నివాసముంటున్న క్యాటరింగ్ పనిచేస్తున్న లక్కి ఆలియాస్ రాబిన్ సన్(25) ఆ బాలిక తో పరిచయం పెంచుకొని 2023 సంవత్సరం లో మాయమాటలు చెప్పి ఇంట్లో డబ్బులు తీసుకురా మనం బయటకు వెల్దాం అని ప్రేమ పేరుతో నమ్మించాడు. అతని మాటలు నమ్మిన బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో స్కూల్ బ్యాగ్ లో బట్టలు సర్దుకొని ఇంట్లో ఉన్న 30 వేల రూపాయలు తీసుకొని రావడంతో రాబిన్ సన్ ఆ బాలికను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి వైజాక్ తీసికెళ్లి అత్యాచారం చేసి రెండు రోజుల తర్వాత నగరానికి తీసుకు వచ్చి వదిలిన రాబి సన్ పారిపోయాడు. భాదిత బాలిక తండ్రి పిర్యాదుతో కిడ్నాప్, అత్యాచారం కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాబిన్ ఆచూకికై దర్యాప్తు ప్రారంబించారు. గత రెండు సంవత్సరాలుగా రాబిన్ సన్ పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నాడు. హాస్పటల్ లో ఉన్న అమ్మమ్మ ను చూడడానికి వచ్చిన రాబిన్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.అతని పై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్ కు తరలించిన్నట్లు డిసిపి సురేష్ కుమార్ వివరించారు.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :**
రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం చందనగర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, రంగారెడ్డి జిల్లా మహిళ డిసిసి అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, జై బాపు జై భీమ్ జై సంవిధన్ అబ్జర్వర్ రమేష్ గుప్త, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుట్ట అమిత్ రెడ్డి నేతృత్వంలో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశ వ్యాప్తంగా జై-బాపు జై-భీమ్ జై-సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, శేరిలింగంపల్లి మైనారిటీ చైర్మన్ అజీమ్, మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, రవీందర్ రావు, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, మహిపాల్ యాదవ్, మిరియాల రాఘవ రావు, లక్ష్మీనారాయణ గౌడ్, వీరేందర్ గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, విరేశం గౌడ్, ఉరిటీ వెంకట్ రావు, డివిజన్ అధ్యక్షులు అలీ, బాష్పక యాదగిరి, మారేలా శ్రీనివాస్, డిసిసి నాయకులు ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, సురేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్, ఏకాంత్ గౌడ్, విక్రమ్, పట్వారీ శశిధర్, కార్తిక్ గౌడ్, గఫుర్, యాలమంచి ఉదయ్ కిరణ్, జవీద్, గౌస్, సత్య రెడ్డి, భరత్, రామచందర్, కిట్టు, నందు, గోపాల్ గౌడ్, సంగమేష్, మునఫ్ ఖాన్, రాము, రెహ్మాన్, ఆయాజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరి గౌడ్, నితిన్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, దుర్గేష్, సాయి కిషోర్, ప్రవీణ్, నందు, దిలీప్, నర్సింగ్ రావు, సుస్మిత, రంగారెడ్డి జిల్లా డిసిసి ఉపద్యక్షురాలు కల్పన ఏకాంత్ గౌడ్, శేరిలింగంపల్లి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక, బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, శ్రీదేవి, పార్వతి, లక్ష్మీ, జయ, సుస్మిత, కవిత, శాంత, లలిత, దివ్య, అరుణ యాదవ్, కృష్ణ కుమారి, కృష్ణ వేణి, లక్ష్మీ దేవి, మేరీ, లోకేశ్వరి, నాగలక్ష్మి, యోగేశ్వరి, లీల, జాబినా, సారా ఖాన్, తన్వీర్ బేగం, శ్రీజ రెడ్డి, అనిత, పార్వతి, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :**
రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందనగర్ డివిజన్ వేముకుంటా బస్తీలో సన్నబియ్యం లబ్ధిదారులు బి.సునీత సుందర్ ఇంటికి రంగారెడ్డి జిల్లా మహిళ డిసిసి అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, జై బాపు జై భీమ్ జై సంవిధన్ అబ్జర్వర్ రమేష్ గుప్త, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం ముగించుకుని లబ్ధిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారి కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు సునీతని ఆరా తీశారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని ఇంటిల్లాలు సమాధానమిచ్చింది. ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని, అంతేకాదు సన్నాలను ప్రోత్సహిస్తూ రైతలకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి ప్రోత్సాహం ఇవ్వడంలో ప్రభుత్వం ముందు వరుసలో నిలిచిందన్నారు. గడిచిన సీజన్లో సన్నాలకు రూ.1.199 కోట్ల బోనస్‌ను రైతుల ఖాతాలో జమ చేసిందని, దీంతో ప్రభుత్వ నిర్ణయాల పట్ల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు నల్లా సంజీవ్ రెడ్డి, శేరిలింగంపల్లి మైనార్టీ చైర్మన్ అజీం, మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డి నియోజకవర్గ నాయకులు మహిపాల్ యాదవ్, మిరియాల రాఘవరావు, వీరేందర్ గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, ఉరిటి వెంకట్ రావు, డివిజన్ అధ్యక్షులు అలీ, బాష్పక్ యాదగిరి, మారేలా శ్రీనివాస్, జహంగీర్, డిసిసి ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, సురేష్ గౌడ్, రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, విక్రమ్, పట్వారీ శశిధర్, యలమంచి ఉదయ్ కిరణ్, జావీద్, గౌస్, రామచందర్, కిట్టు, సంగమేష్, మునాఫ్ ఖాన్, రాము, రెహమాన్, అయాజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరిగౌడ్, నితిన్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, దుర్గేష్, ప్రవీణ్, నందు, దిలీప్, నర్సింగ్ రావు, సుస్మిత, శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక,బ్లాక్ ప్రెసిడెంట్లు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర స్నానమాచరించిన ఓసి సంఘాల జాతీయ అధ్యక్షులు



**మహాదేవపూర్ మే 22 (నినాదంన్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన కాళేశ్వర క్షేత్రంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఓ సి సంఘాల జాతీయ అధ్య క్షులు జి కరుణాకర్ రెడ్డి దంపతులు గోదావరి నదిలో పుష్కరస్నానం ఆచరించారు. అనంతరం జ్ఞాన సరస్వతీ దేవి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రలు సుభిక్ష్మంగా ఉండాలని పాడి పంటలతో పాటు వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆయన ఆకాంక్షించారు. అన్ని రంగాలలో రెండు రాష్ట్రాలు ముందుండి అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. పుష్కర స్నానం కొత్త అనుభూతిని ఇచ్చిందని మొదటి సారి ఇక్కడికి రావడం జరిగిందని, ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించిందన్నారు. ప్రతీ ఒక్కరు సరస్వతీ పుష్కరాలకు తరలి వచ్చి పుష్కర స్నానం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## భారీ వర్షాలకు నీటిపాలైన ధాన్యం... జాడలేని అధికారులు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 22(నినాదం న్యూస్):**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించి, చేతికి వచ్చిన వరి ధాన్యం అమ్ముకునే సమయంలో కళ్లముందే నీటిపాలవడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. బుధవారం, గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు జిల్లాలోని వివిధ గ్రామాలలో అరబెట్టిన ధాన్యం నీటిపాలైంది. ప్రతీరోజు మబ్బులు చూసి టార్పాలిన్లు కప్పుకోవడం, ఉదయం మళ్లీ ఎండకు తీయడం రైతులకు ఇబ్బందిగా మారింది. ఇదిలా ఉండగా బుధవారం, గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలు రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి. అకాల వర్షాలకు కల్లాల్లోని ధాన్యంతో సహా కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం కూడా తడిసిముద్దయింది. జిల్లాలోని కౌటాల మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తుండగా, సాండ్గాం, వీరవెల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇటీవల ప్రారంభించారు. రైతులకు పరిధాన్యం చేతికొచ్చి దాదాపు నెలరోజులు కావస్తుంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలులో తీవ్ర జాప్యం జరిగింది. వర్షాకాలం సమీపిస్తున్న సమయంలో కొనుగోలు చేయడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం, గురువారం అకాల వర్షాలకు కౌటాల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం వద్ద కుప్పగా పోసిన వరి ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. కౌటాల మండలంలోని సాండ్గాం, వీరవెల్లి గ్రామాలలో పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే మగ్గుతుంది. గ్రామాలలో దాదాపు 20వేల క్వింటాళ్ల ధాన్యం ఉండగా ఇప్పటికీ క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేయలేదనీ రైతులు వాపోతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రంలో అమ్మకానికి పెట్టిన ధాన్యం కుప్పలు తడిసి ముద్దవుతున్నాయి. భారీ వర్షాలు కురవడంతో కుప్పలుగా పోసిన ధాన్యం వరదల్లో కొట్టుకుపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నీళ్ల పాలు కావడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
కొందరు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ చేసేందుకు సరిపడా స్థలం లేకపోవడంతో రైతులు ఇళ్లవద్దనే ధాన్యం అరబెట్టుకొని పడిగాపులు కాస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వాధికారి కూడా కొనుగోలు కేంద్రాలను సందర్శించలేదని రైతులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, మే 22( నినాదం న్యూస్):**
సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో సీఎం సహాయ నిధి నుంచి నియోజకవర్గానికి మంజూరైన 40 చెక్కులను ఆమె బాధితులకు అందజేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేసుకున్న పేదలకు ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు దుర్పతాబాయ్. రవీందర్. శంకరమ్మ . శ్రీధర్. జుమ్మడి ఆనంద్. అఫ్రోజ్ అలీ. తదిరులు పాల్గోన్నార.